

కేంద్ర మంత్రులను కలిసిన పండ్ల సమాఖ్య నేతలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డప్ప, పోచ బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, మాధవిలను జిల్లా పండ్ల పరిశ్రమ సమాఖ్య నేతలు శివకుమార్, తపలపల్లి బాబురెడ్డి, కట్టమంచి బాబిలు పండ్ల పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఐసిడి గురించి కేంద్ర ప్రభుత్వంలోని ఆహార శుద్ధి మంత్రి పశుపతి కుమార్ పరాస్, కేంద్ర కామర్స్, ఇండస్ట్రీస్ మంత్రులు పియూష్ గోయల్‌కి వినతిపత్రం సమర్పించారు.



ఆంక్షలతో అడ్డుకోలేరు..

- జగన్ రెడ్డికి భయమంటే ఏమిటో చూపిస్తా..
- పోలీసుల తీరుపై మండిపడ్డ నారా లోకేష్
- టిడిపి నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం



ఆంక్షల నడుమ చిత్తూరు రూరల్ మండలం ఎన్‌ఆర్ పేట బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు రూరల్ మండలంలోని ఎన్‌ఆర్‌పేట వద్ద బుధవారం ఏర్పాటు చేసిన యువగళం బహిరంగ సభను డిఎస్పీ శ్రీనివాస మూర్తి అనుమతులు లేవంటూ పోలీసు సిబ్బందితో అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, తెలుగుదేశం నేతల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకుంది. రోడ్లపై సమావేశాలు నిర్వహించరాదని రాజ్యాంగంలో ఎక్కడ ఉందో చూపాలంటూ నారా లోకేష్ రాజ్యాంగాన్ని పట్టుకుని డిఎస్పీని ప్రశ్నించారు. సభలు పెట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడం లేదంటూ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సభను నడిపి తీరుతామంటూ టిడిపి నేతలు వాహనాలపై భారీ స్పీకర్లు పెట్టి ప్రసంగాన్ని ప్రారంభించారు. అయితే పోలీసులు నిరాకరంచడంతో కార్యకర్తల మధ్య సాధారణ మైక్‌లోనే లోకేస్ ప్రసంగించారు. జగన్ రెడ్డికి భయమంటే ఏమిటో చూపిస్తానని, పోలీసులను అడ్డంపెట్టుకుని ఆంక్షల పేరుతో పాదయాత్రను అడ్డుకోవడం సాధ్యం కాదని హెచ్చరించారు. అధికార పార్టీ నేతలకు ఎందుకు ఆంక్షలు వర్తించవా.. ఒక్క లోకేష్ బాబుకేనా అంటూ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్, షర్మిల, రాహుల్ గాంధీ పాదయాత్రలకు లేని ఆంక్షలు లోకేష్ పాదయాత్రకు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బంగారుపాళ్యంలో వాహనాలు లాక్కోవడంతోపాటు తప్పుడు కేసులు పెడితే కోర్టు చీవాట్లు పెట్టిందని గుర్తు చేశారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా, అక్రమంగా ఇసుక, మైనింగ్ తరలింపు రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో జగన్ నెంబర్‌వన్ అని అన్నారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీనివాసులు భూభకాసురుడిలా కనిపించిన భూమినంతా కాజేస్తూ ప్రజాల సొమ్మును దోచుకుంటున్నారని, వారికి ప్రజలే తగ్గిన బుద్ధి చెప్పాలని అన్నారు. చంద్రబాబు ఏం చేశారని ప్రశ్నిస్తున్న వారు శాసనసభకు వేళ్ళేదారి వేసింది చంద్రబాబే అని, శాసన సభ, శాసన మండలి కట్టింది చంద్రబాబేనన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర అంటే భయమెందుకని మాజీ మంత్రి అమరనాధరెడ్డి ప్రశ్నించారు. ఎన్‌ఆర్‌పేట బహిరంగ సభ అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎక్కడా లేనివిధంగా లోకేష్ పాదయాత్రపై ఆంక్షలు పెట్టడం ఏమిటని, ఎన్ని అడ్డకుంలు సృష్టించినా పాదయాత్రను అడ్డుకోలేరని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టినా ఎంత నిర్భందించినా యువగళం పాదయాత్ర జరిపితీరుతామన్నారు. పులివర్తి నాని, చంద్రప్రకాష్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

13వ రోజు పాదయాత్ర సాగిందిలా..

యువగళం పాదయాత్ర 13వ రోజు బుధవారం చిత్తూరు రూరల్ మండలం దిగువమాసపల్లి నుంచి ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. 9.45 గంటకు సిపిపుడ్స్ దిగువమాసాపల్లి పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అక్కడి నుండీ అరతాల కృష్ణాపురానికి 11గంటలకు చేరుకొని యువతీయువకులతో ముఖాముఖి నిర్వహించారు. చంద్రబాబు నాయుడు పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఒకే రాజధానికి కట్టుబడి ఉన్నట్లు నారా లోకేష్ తెలిపారు. జగన్ ప్రభుత్వంలో కొత్తగా ఫ్యాక్టరీలు రావడం లేదన్నారు. వచ్చేఎన్నికల్లో నిరుద్యోగ యవత ఆలోచించాలని పిలుపునిచ్చారు. 12గంటలకు అరతాల వద్ద భోజనం చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు కృష్ణాపురం వద్ద రైతులతో సమావేశమైయ్యారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెసుకున్నారు. రెండు గంటలకు కృష్ణాపురం నుండీ పాదయాత్ర ప్రారంభించారు. సాయంత్రం 4 గంటలకు ఎన్‌ఆర్‌పేట సెంటర్‌లో పాదయాత్రకు బయలుదేరారు. ఎన్‌ఆర్‌పేట వద్దకు పాదయాత్ర చేరుకుంటున్న సందర్భంలో పోలీసులు రోడ్డుపై బహిరంగ సభకు అనుతులేవంటూ అడ్డకున్నారు. దాదాపు గంటకు పైగా పోలీసులు, తెలుగుదేశం నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.




సభను అడ్డుకోవడంతో పోలీసులతో వాగ్వివాదం చేస్తున్న నారా లోకేష్, తెలుగుదేశం నేతలు

ఉద్యమ నేతలను ఎన్నుకోండి

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి- వీకోట: రాబోవు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేతలను మొదటిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వీకోటలోని ప్రాథమిక పాఠశాలలో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల పరిచయవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులపై కక్ష సాధింపు ధోరణితో ముందుకు వెళ్తోందని తెలియజేశారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వంటి వెట్టిచాకరి విధానాలు రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగంను కాపాడుకోవడానికి ఉద్యమనేపథ్యం ఉన్న అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు దీటుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబు రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి ఉద్యమ నేతలను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి

ఫిబ్రవరి నెల మొదలై 8వ తేదీ దాటినప్పటికీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడాన్ని ఖండిస్తున్నట్లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వాస్తవంగా ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, కానీ గత 6నెలలుగా సకాలంలో జీతాల అందక ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని అన్నారు. వీరికి వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులకు పిఎఫ్, ఏపిజిఎల్ఐ డబ్బులు, లోన్లు క్లోజర్ గత ఏడాదిగా చెల్లించకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 7 కరువు భత్యాలు పెండింగ్‌లో ఉంచారని, పెన్షనర్లకు మూడు విడతల్లో పిఆర్‌సి అరియర్లు చెల్లిస్తామని నేటికీ ఉత్తర్వులు ఇచ్చినా అమలు కాలేదన్నారు. సరండర్ లీవ్, సంపాదిత సెలవులకు దిక్కులేదని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపు ధోరణి మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీ ఇచ్చిన సీపీఎస్ రద్దు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాఉద్యమాలను, ఉపాధ్యాయ ఉద్యమాలను అనగదొక్కే విధానం సరికాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న తమకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘుపతి రెడ్డి, మండల యూటీఎఫ్ అధ్యక్షురాలు నిర్మల, మండల ఎస్‌టియు నేత కేపి.శ్రీనివాసులు, సిఐటియు నాయకురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు అంగన్వాడీసిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి

అభివృద్ధి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి

ఎంఎల్‌ఏ, జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు నడిపించే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వీకోటలోని సెంటర్ బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ సర్పంచ్ పిఎన్.లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నిర్వహించిన ఎస్సార్ మినీ షాపింగ్ కాంప్లెక్స్-2 దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో అర్హులైన ప్రతిఒక్కరికి అభివద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పిఎన్.నాగరాజు చొరవతో వీకోట మేజర్ పంచాయతీలో అభివద్ధి జరుగుతోందని దీనికి సహకరిస్తున్న ప్రజలందరికీ కతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో వీకోట గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా నిలుస్తుందని దానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. పట్రపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వపరంగా వారికి అందుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల పథకంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించారు. సచివాలయ పరిధిలో గ్రామపంచాయతీ వారు గుర్తించిన అన్ని వీధులలో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టి పూర్తిచేస్తామని పిఎన్.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ రెడ్డి, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, సింగిల్ విండో ఛైర్మన్ దవనంభక్త, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధి కమిటీ ఛైర్మన్ అమర్నాథ్, ఎంపీడీవో బాలాజీ, ఈవో యాదవపతి, సర్పంచులు, ఎంపీటీసీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్

ప్రజా సమస్యల పరిష్కారమే సీఎం లక్ష్యం

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రజాశక్తి- యాదమరి: ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే సీఎం లక్ష్యమని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్.బాబు పేర్కొన్నారు. గురువారం తెల్లరాళ్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటించారు. పావడ దాసురు, తెల్లరాళ్లపల్లి గ్రామంలో ప్రతిగడప వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెల్లరాళ్లపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగు పర్చాలని ప్రజలు ఎమ్మెల్యే దష్టి తీసుకొచ్చారు. వేపనపల్లి హరిజనవాడలో అర్హులైన వారికి పక్కాఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బి.ధనుంజయరెడ్డి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణరెడ్డి, రవీంద్ర, తహశీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజ్, ఎస్‌ఐ సుమన్, ఏపీఎం కల్పలత రెడ్డి, హౌసింగ్ ఏ.రవి పాల్గొన్నారు.



తెల్లరాళ్లపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ఆహార భద్రతా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్‌రెడ్డి



రాగి జావా తయారీని పరిశీలిస్తున్న విజయ ప్రతాప్ రెడ్డి

ప్రజాశక్తి- సోమల: ఆహార భద్రత చట్టంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఫుడ్‌కమిషన్ ఛైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర ఫుడ్ కమిషన్ డిడి సురేష్‌తో కలిసి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా సదుం మండలం కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, దిగువజాండ్రపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఎంత మంది ఉన్నారు, వారికి ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా అని వివరాలను అంగన్వాడీ కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న గర్భిణులు, బాలింతలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్టు, ప్రధానమంత్రి మాత యోజన పథకం ద్వారా మొదటిసారిగా గర్భం దాల్చిన వారికి రూ.5వేలు ఇస్తున్నారా, మీకు సక్రమంగా భోజనం ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చాలా చక్కగా రైమ్స్ చెప్పడంతో వారిని అభినందిస్తూ వారికి చాక్లెట్లు పంచిపెట్టారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ ఏర్పాటు చేయుటకు రూ.2వేలు అంగన్వాడీ కార్యకర్తకు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని 18 నెంబర్ చౌకదుకాణాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం, కందిపప్పు, చక్కెర కార్డుదారులకు సక్రమంగా సకాలంలో అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకుని రికార్డ్సను పరిశీలించారు. ఆ తర్వాత బీసీ సంక్షేమ జ్యోతిరావుపూలే బాలుర గురుకుల వసతిగహాన్ని పరిశీలించి, స్టోర్ రూమ్ లోనే స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి, పిల్లలకు అందించే రాగిజావ తయారీని పరిశీలించారు. అనంతరం భోజనం, గుడ్లు, రాగి జావా ఇస్తున్నారా అని, బాగా చదువు చెప్పుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదివి మీతల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

తహశీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత చిత్తూరు జిల్లాకు రెండోసారి రావడం జరిగిందన్నారు. ఈ కమిటీ ముఖ్యఉద్దేశం ఆహార భద్రత చట్టంపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగించడం రేషన్‌కార్డు కలిగిన అందరికీ రేషన్ బియ్యం సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించడం, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించడం, ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర వస్తువులు సక్రమంగా అందజేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నాలుగు శాఖలకు సంబంధించి సివిల్ సప్లై అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతిగహాలలో పిల్లలకు నాణ్యతమైన భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించడం ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని ఆదేశాలు జారీ చేయడం, అంగన్వాడీ కేంద్రాలని పరిశీలించడం జరుగుతోందని అన్నారు. డిఎస్‌ఓ శంకర్, డిఎం సివిల్ సప్లయిస్ మోహన్ బాబు, సాంఘిక సంక్షేమశాఖ మరియు సాధికారత అధికారిణి రాజ్యలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి నాగశైలజ, ఫుడ్ ఇన్స్పెక్టర్లు సతీష్, రాముడు, ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి తూనికలు కొలతలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి: కలెక్టర్

ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పేరు నమోదు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారవేదికగా స్పందన కార్యక్రమంను అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని, ఈ అర్జీల పరిష్కారం నాణ్యతతో సంతప్తిస్థాయిలో ఉండేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ యం.హరినారాయణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్, జాయింట్‌కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన ముఖ ఆధారిత హాజరు, సచివాలయ సిబ్బంది హాజరు, మీ సేవా, ఏపీ సేవా, జిఎస్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ, ఇతర సంబంధిత అంశాలపై అన్ని శాఖల విభాగాధిపతులతో, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంను అత్యంతప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. ఈ అర్జీల పరిష్కారం నాణ్యతతో సంతప్తి స్థాయిలో ఉండాలని, స్పందన అర్జీల పరిష్కారంనకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్మెంట్ సరైనదిగా ఉండాలని తెలిపారు. స్పందన అర్జీలపై సత్వరమే స్పందించాలన్నారు. స్పందన, ఏపీ సేవా, మీసేవ ద్వారా అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ప్రతిసచివాలయం పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలబ్ధికి సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితాలను ప్రదర్శించాలని, స్పందన కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సచివాలయాలను ఆకస్మికతనిఖీ సమయంలో స్పందన కార్యక్రమం నిర్వహణ, అర్జీలు ఆన్‌లైన్‌లో పొందుపరచటం, స్పందన రిజిస్టర్‌లో నమోదు, సంబంధిత అంశాలను పరిశీలించాలన్నారు. ఈ పరిశీలనలో భాగంగా గుర్తించిన అంశాలను రిమార్కుల రూపంలో రిజిస్టర్‌లో కచ్చితంగా రాయాలన్నారు. జిల్లా అధికారులు సచివాలయాల తనిఖీకి సంబంధించి రిపోర్టును జడ్పీ సీఈఓకు పంపే నివేదికలో సచివాలయపరిధిలో రాసిన రిమార్కులను పొందపరచాలని ఆదేశించారు. వాలంటీర్లు బయోమెట్రిక్ అటెండెన్స్ వారంలో మూడురోజులు కచ్చితంగా వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రాష్ట్ర ప్రభుత్వం ముఖఆధారిత హాజరు తప్పనిసరి చేసిందని, ఇందులో భాగంగా ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పేరునమోదు చేసుకొని హాజరు కచ్చితంగా వేయాలనన్నారు. ప్రతి ఉద్యోగి అందుకు సంబంధించిన యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, కచ్చితంగా హాజరు వేసేలా విభాగాధిపతులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కి జెడ్పిసిఈఓ ప్రభాకర్ రెడ్డి, పీఆర్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు చంద్ర శేఖర్‌రెడ్డి, దేవానందం, నాగజ్యోతి, సిడిపిఓ ఉమాదేవి, సమగ్రశిక్ష ఏపీసి వెంకట రమణారెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, డ్వామా పిడి గంగాభవాని, డిపిఓ లక్ష్మీ, ఐసీడీఎస్ పిడి నాగశైలజ, అధికారులు పాల్గొన్నారు.

వేగంగా గృహనిర్మాణ పనులు : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలోని జగనన్న హౌసింగ్ కాలనీల్లో గహనిర్మాణ పనులు వేగంగా జరిగేలా హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. కమిషనర్ బుధవారం ఉదయం దొడ్డిపల్లి హౌసింగ్ లేఅవుట్‌ను సందర్శించారు. ఈసందర్భంగా లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్లనిర్మాణాలపై సంబంధింత అమినిటీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిఎల్‌స్టేజీలో ఉన్న గహాలపై ప్రత్యేకదష్టి సారించాలని ఆదేశించారు. పనులు నిరంతరం జరిగేలా చూడాలని, మార్చి 15కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. అనంతరం నిర్మాణ పనులు జరుగుతున్న పలు గహాలను తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లనిర్మాణానికి అవసరమైన సహకారాన్ని వేగంగా అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, సూపర్వైజర్ అధికారులు లోకనాథం, ఆదాము, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జగనన్న గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

అతిథి అధ్యాపకులను

కాంట్రాక్ట్ వ్యవస్థలోకి విలీనం చేయాలి

ప్రజాశక్తి- కుప్పం: రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను కాంట్రాక్ట్ వ్యవస్థలోకి విలీనం చేయాలని, ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే రెన్యువల్ ఇస్తూ ,12 నెలల జీతం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గెస్ట్ ఫ్యాకల్టీ బుధవారం కుప్పంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు నెలనెలా కాకుండా సంవత్సరానికి ఒకసారి ఇవ్వడం వలన ఉద్యోగ భద్రత లేకుండానే పనిచేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వకపోయినా పేద విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్, ఎంటిఎస్, కాంట్రాక్టు మరియు పార్ట్‌టైం అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ వారికి నెలనెలా జీతం ఇస్తున్నారని, తమకు నెలకు రూ.10వేలు తక్కువ జీతం ఇస్తున్నారని వాపోయారు. అదీ నెలనెలా ఇవ్వకుండా సంవత్సరం మొత్తానికి కలిపి 8 నెలలు మాత్రమే చెల్లిస్తున్నారని దీని వలన కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ విఠపు మాట్లాడుతూ మీ సమస్యలన్నింటినీ విద్యాశాఖ మంత్రి, కమిషనర్‌కి రెఫర్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుమార్, జనరల్ సెక్రటరీ మణికంఠ, ట్రెజరీ రజనీ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంకు వినతిపత్రం ఇస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ

అభివృద్ధికి దూరంగా దళితవాడ

మౌలిక వసతులు శూన్యం

పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మేలుమాయి పంచాయతీ దళితవాడలో ఇప్పటివరకు సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి కొళాయిలు వంటి కనీస మౌలిక వతసతులు లేవు. ఈ దళితవాడలో దాదాపు 150 కుటుంబాలు జీవిస్తున్నాయి. వీరికి కల్పించాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో అటు అధికారులు, ఇటు పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దళితవాడలో సుమారు పది సంవత్సరాల క్రితం ఓవర్ ట్యాంకు నిర్మించారు దీని నుంచి కాలనీలోకి పైపులైను వేయకపోవడంతో నీరు ట్యాంకు నిండి వృథా రోడ్లపై ప్రవహిస్తోంది. దీని వలన తాగునీటి ట్యాంకు పరిసరాల్లో మురుగు చేరి దోమలకు ఆవాశాలుగా మారుతోందని స్థానికులు వాపోయారు. అలాగే చేతి బోరు నుంచి నీరు పుష్కలంగా



వృథాగా పోతున్న ట్యాంక్‌లోని నీరు



శ్మశాన వాటికకు వెళ్లే దారిలో నిలిచిన బురద నీరు

వచ్చేవని, దాన్ని మరమ్మతుల చేయకపోవడంతో నిరుపయోగం పడిఉందని కాలనీలోని దళితులు చెబుతున్నారు. తమ దళితవాడకు మురుగునీటి కాలువలు, సిసి రోడ్లు వేయాలని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ తమను పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా శ్మశాన వాటికకు వెళ్లే దారి తగ్గుప్రాంతంలో ఉండటంతో కాలనీలోని నీరుమొత్తం ఆ దారి గుండా వెళ్లడం వలన బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఎవరైనా మరణిస్తే వారిని శ్మశాన వాటికకు తరలించాలంటే నానా ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు కావల్సిన వసతులు కల్పించాలని కోరుతున్నారు.

ఈ- పంట నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీషా



వెదురుకుప్పంలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా అన్నారు. బుధవారం మండలంలో రబీ సీజన్ పంటలను నమోదు చేసుకున్న వారి పంటలను సూపర్‌చెక్క చేయడం జరిగిందన్నారు. అలాగే పలువురు రైతులు సాగుచేసి వేరుశెనగ, మినుములు, అలసంద, మామిడి పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. అన్నూరు గొపిశెట్టిపల్లి, ఆకత్తూరు ఆర్బీకేలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజినల్ వ్యవసాయ అధికారి మధుసూదన్రెడ్డి, మండల వ్యవసాయ అధికారి హేమలత, ఏఈవోలు గాయత్రి, హేమాద్రి ఉన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లి, వెదురుకుప్పం రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్‌బుకింగ్ చేసిన రికార్డులను జిల్లా వ్యవసాయాధికారి బషీర్ అహ్మద్, సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ పరిశీలించారు. బుధవారం ఆర్‌బికెల్లో ఎరువుల పంపినీ, పిఎం కిసాన్, ఈ కేవైసిలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఈ క్రాప్ బుకింగ్ చేసిన పంటలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి సీ.వనిత, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి గృహసారథులు కృషి చేయాలి

నియోజకవర్గం పరిశీలకులు జింకా చలపతి

ప్రజాశక్తి- పులిచెర్ల: వైసీపీ విజయానికి సచివాలయ గృహసారథులు కృషి చేయాలని పుంగనూరు నియోజకవర్గం పరిశీలకులు జింకా చలపతి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి, సింగనమల నియోజకవర్గం పరిశీలకులు వల్లివేడు పధ్వీరెడ్డి, జడ్పిటిసి సభ్యులు మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కల్లూరు జడ్పీబంగ్లాలో బుధవారం మండలంలోని సచివాలయ గహసారథులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాబోవుఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వాలంటీర్లు, గృహసారథులు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ సంక్షేమపథకాల ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

బైరెడ్డిపల్లి: మండలంలో నూతనంగా ఎన్నికైన సచివాలయ కన్వీనర్లు 57మందికి గృహసారథులు 534మందికి స్థానిక హెచ్‌వీఎన్ కళ్యాణ మండపంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో వాలంటీరు వ్యవస్థను ప్రారంభించి గ్రామాల్లోని సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించాలని అన్నారు. ప్రతిగ్రామంలో ప్రతి కుటుంబానికి జగనన్న నవరత్నాల్లోని సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.రెడ్డప్ప, వైస్ ఎంపిపి రూపా జయకుమార్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్ల సమావేశంలో మాట్లాడుతున్న జింకా చలపలి

వైద్యశిబిరానికి విశేష స్పందన



ఉచిత గుండె వైద్యశిబిరంలో పాల్గొన్న ఎంపీపీ మొగసాల రెడ్డప్ప

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: గుండె వైద్యంలో ప్రఖ్యాతి గాంచిన నారాయణ హదయాలయ వారితో కలిసి భారతీయ అంబేద్కర్ సేన (బాస్) గుండె వైద్యశిబిరాన్ని బుధవారం బైరెడ్డిపల్లిలోని రాయల్ మహాల్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. నారాయణ హదయాలయకు చెందిన ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ మంజునాథ్‌బాబు ఆధ్వర్యంలో వైద్య బందం ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఈ వైద్యశిబిరాన్ని తహాశీల్దార్ జిఎం. కుమారస్వామి ప్రారంభించారు. పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి వైద్యం చేయించుకున్నారు. వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చిందని బాస్ రాష్ట్ర కన్వీనర్ ఉలగనాథన్ గణపతి తెలిపారు. ఇందులో 258 మంది వైద్యం చేయించుకోగా వీరిలో 16 మందికి గుండె జబ్బులు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరికి ఆరోగ్యశ్రీ ద్వారా కోలార్‌లోని నారాయణ హార్ట్ సెంటర్‌లో ఆంజియో గ్రామ్ చేసి, అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా చేయడం జరుగుతుందని వైద్యులు, నిర్వాహకులు తెలిపారు. గుండె జబ్బుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ మంజునాథ్ బాబు సూచించారు. డాక్టర్ కిరణ్, వైద్య శిబిరాల కోఆర్డినేటర్ నరేష్, టెక్నీషియన్లు మనోజ్, ప్రవళిక, ఎంపీపీ మొగసాల రెడ్డప్పలతోపాటు బాస్ నాయకులు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో

ప్రతిభ చాటిన డీఎం పురం విద్యార్థి



విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో డీఎంపురం ఉన్నతపాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం నమశ్శివాయ అన్నారు. బుధవారం రాష్ట్రస్థాయి సాఫ్టబాల్ పోటీల్లో సత్తదాటిన విద్యార్థి శశిరంను హెచ్‌ఎం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ డీఎంపురం ఉన్నతపాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ చక్కగా రాణిస్తూ పాఠశాల కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటుతున్నారని అన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో పెదవేగి గ్రామంలో నిర్వహించిన అండర్ -14 విభాగానికి చెందిన సాఫ్ట్‌బాల్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మన పాఠశాల పేరు ప్రతిష్టలను నిలిపారని అభినందించారు. క్రీడల్లో విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చి రాష్ట్ర స్థాయి క్రీడలో రాణించేలా చేసిన పీఈటీ తిరుమల రాజును అభినందించారు.

భారతంమిట్టలో వైద్యశిబిరం



వైద్యశిబిరంలో చికిత్స చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ భారతంమిట్టలో సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో చిన్నారికి టైఫాయిడ్ జ్వరం రావడంతో అప్రమత్తమైన వైద్యసిబ్బంది వైద్య శిబిరం నిర్వహించి ప్రతిఇంటిని తనిఖీ చేసి ఆరోగ్య సూత్రాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఇరికిపెంట పంచాయతీ వడ్డీపల్లె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యఅధికారి శివప్రతాప్, సిబ్బంది రహిమా, చిన్నప్ప, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల శిక్షణాశిబిరం ప్రారంభం

ప్రజాశక్తి- కార్వేటినగరం: క్రీడలపై ఆసక్తి కలిగిన గ్రామీణ విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం శిక్షణా శిబిరాన్ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ చెంగల్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివద్ధితో పాటు క్రీడలను ప్రోత్సాహిస్తోందన్నారు. ఈ క్రీడా శిబిరాన్ని ప్రతివిద్యార్థి సద్వినియోగం చేసుకుని గ్రామీణస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. అధ్యాపకులు మాట్లాడుతూ ఎక్కడాలేని విధంగా కార్వేటినగరం జిల్లా విద్యా శిక్షణా సంస్థలో క్రీడాశిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను క్రీడలవైపు కూడా ప్రోత్సాహించడం ఎంతో ఆనందగా ఉందని కొనియాడారు. ఈక్రమంలో భాగంగా అండర్-14 బాల, బాలికలకు వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, జిల్లా స్కూల్ గేమ్స్ అండ్ ఫెడరేషన్ సెక్రటరీ సురేష్ బాబు, ఎస్టీయూ రాష్ట్రకార్యదర్శి నాగేశ్వరరావు, పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



వాలీబాల్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లతబాలాజీ

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటముని నాయుడు

ప్రజాశక్తి- పులిచెర్ల: కల్లూరు- పులిచెర్ల మార్గమధ్యంలోని దేవలంపేట పంచాయతీ కొక్కువారిపల్లి బస్టాప్ వద్ద నిలబడి ఉన్న ఓ వ్యక్తిని బుధవారం కారు ఢీకొన్న ప్రమాదంలో ఆవ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొక్కువారిపల్లికి చెందిన వెంకటముని నాయుడు (54) బస్టాప్ వద్ద నిలుచొని ఉండగా కల్లూరు నుంచి రొంపిచర్ల వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటముని నాయుడుకి తలకు, నడుముకు త్రీవగాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు క్షతగాత్రుడిని పులిచెర్ల ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడికి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కల్లూరు పోలీసులు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టును ఢీకొన్న కారు- ఇద్దరికి తీవ్రగాయాలు



ప్రమాదంలో గాయపడిన యువకులు దినేష్, అభి

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని రాజుపేట సమీపంలోని కల్కి ఆశ్రమం వద్ద ఓ కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం కల్కి ఆశ్రమం వద్ద ప్రధాన రహదారిలో రాజుపేట రోడ్డు నుంచి వస్తున్న కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో మణేంద్రం పంచాయతీ మొద్దులవంక గ్రామానికి చెందిన దినేష్ (32,) కష్ణరాజపురం గ్రామానికి చెందిన అభి (28) కర్ణాటక సరిహద్దు రాజుపేట రోడ్డు నుంచి తమపనులు ముగించుకుని రామకుప్పనికి వస్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను హుటాహుటిన కుప్పం పీఈఎస్ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం..

ప్రజాశక్తి- సోమల: రహదారి భద్రత నియమాలను ప్రతిఒక్కరూ పాటించి గమ్యస్థానానికి క్షేమంగా చేరి కుటుంబాలతో ఆనందంగా గడపాలని సోమల జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ ముని ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, కారు ఇతర వాహనాలు నడిపేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం పనికిరాదని, రోడ్డు భద్రత నియమాలను ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా చట్టాలను, ఎమర్జెన్సీ ఫోన్‌నెంబర్లను తెలుసుకొని ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ జయరాం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెడ్ కానిస్టేబుల్

సంక్షిప్త వార్తలు


తహశీల్దార్‌కు సత్కారం



ప్రజాశక్తి- విజయపురం: విజయపురం మండలానికి నూతనంగా విచ్చేసిన తహశీల్దార్ వెంకట్రాయను బుధవారం వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు శాలువా కల్పి ఘనంగా సత్కరించారు. మండలంలోని రెవెన్యూ సమస్యలు చాలా ఉన్నాయని, అలాగే శ్మశానానికి దారి లేకుండా ఇబ్బందు పడుతున్నారని సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మంచి బాలాజీ, మండల అధ్యక్షులు గోపీనాథ్, ఎంపిటిసిలు రాజగోపాల్, సరళ, వెంకటేశ్, సింగిల్ విండో హరిబాబు నాయుడు, నాగేంద్ర, వెంకట రామరాజు, రమణయ్య పాల్గొన్నారు.

వీడని పొగ మంచు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలో పగలంతా వేడి ఉన్నప్పటికీ ఉదయం దట్టమైన పొగ మంచుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పగటి పూట అప్పుడే వేసవి కాలం వచ్చిందా అన్నంత ఎండగానూ, ఉదయం ఎనిమిది గంటల వరకు పొగ మంచు కురుస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఉదయం మంచు వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.



జి-20 అంశాలపై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రొంపిచెర్ల మండల వ్యవసాయ కార్యాలయంలో స్థానిక మహిళలకు జి-20 ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం, సహాయ వ్యవసాయ సంచాలకులు టివి నాగపద్మిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు సేంద్రీయ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, చిరుధాన్యాలలో పోషక విలువలు వాటి ప్రాముఖ్యత, వాటి సాగులో లాభాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారిని సుధారాణి, ఆర్‌బికె సిబ్బంది వెంకటరమణ నాయక్, ఏపీ సిఎన్‌ఎఫ్ సిబ్బంది రెడ్డమ్మ, ఓబులేసు, మహిళా రైతులు పాల్గొన్నారు.

భోజనాన్ని తనిఖీ చేసిన ఏపీఎం

ప్రజాశక్తి- సోమల: ఎస్.నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలను వెలుగు ఏపీఎం శివ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఏపీఎం మాట్లాడుతూ పాఠశాలల్లో నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని గ్రేడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ, చిత్తూరు రీడ్స్ సంస్థ అధ్యక్షులు లూథెర్ స్టీఫెన్స్ జ్ఞాపకార్థం దివ్యాంగులకు నిత్యావసర సరుకులను తహశీల్దార్ బెన్‌రాజు బుధవారం అందించారు. తహశీల్దార్ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. 25 మంది దివ్యాంగులకు రూ.2వేలు విలువ చేసే బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ నరసింహారెడ్డి, ఎంపిడిఓ హరిప్రసాద్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మునస్వామి, గోవిందు, హేమ, మౌనిక, భాను, భువన పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-రామకుప్పం: మండలపరిధిలోని కష్ణరాజపురం గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రాన్ని వైసీపీ నేతలు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లేకపోవడంతో పిల్లలు ఇతర గ్రామాలకు వెళ్లాల్సి ఉందని, వైసిపి ప్రభుత్వం చొరవతో గ్రామంలో మిని అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, గంగయ్య, మోహన్, సుబ్రహ్మణ్యం, అశోక్, రమేష్, అంగన్వాడీ కార్యకర్త ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని మహావీరపురంలో టిడిపి, కాంగ్రెస్ నుంచి సుమారు 40 కుటుంబంలోని మాజీ ఎమ్మెల్యే తనయుడు మోహన్ రాజ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల మంత్రి రోజా సోదరుడు కుమారస్వామిరెడ్డి సమక్షంలో బుధవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గజేంద్ర, వెంకటరమణ, లోకయ్య, మురళి, తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎంపీపీ జమున, వైస్‌ఎంపీపీ దశరథరాజు, బాలాజీ, పార్టీ అధ్యక్షులు గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి మునికష్ణ, నాయకులు శేఖర్‌రాజు, మురళి, నాగేంద్ర పాల్గొన్నారు.


'అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు'

గ్రామంలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అడవికి నిప్పు మానవాళి ముప్పని అని ఎఫ్‌ఎస్‌ఓ నయుం అలీ బుధవారం ప్రజలకు అవగాహన కల్పిచారు. పలమనేరు రేంజ్, కాలువపల్లి సెక్షన్‌లోని టేకుముంద, గౌరీశంకర్‌పురం గ్రామాల్లో అటవీ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అడవులకు నిప్పుపెట్టడం వలన మానవాళికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అడవులకు నిప్పు పెట్టడం, జంతువులను వేటాడటం, చెట్లను నరకడం వంటివి పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పలమనేరు రేంజ్ కాలవపల్లి సెక్షన్ అధికారి రమేష్, సిబ్బంది శ్రీనివాసులు, ప్రేమలత, హైమావతి, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించండి

ప్రజాశక్తి - సోమల: సచివాలయపరిధిలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిశీలించి వేగవంతంగా పరిష్కరించి ధ్రువపత్రాలను సకాలంలో అందజేయాలని తహశీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని పొదలకుంటపల్లె సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను , సిబ్బంది హాజరును పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్

IN THE COURT OF THE MACT-CUM- 1st ADDITIONAL DISTRICT JUDGE, KADAPA.

I.A. No. 499/ 2022

M.V.O.P. No. 185/ 2014

S.Moula /injured. **...Petitioner**

Vs

1) K. Krishnan, S/o. K.Venkataramulu Naidu, Hindu, Aged about 51 years, Driver of the Oil tanker No. AP.03-U-0547, Residing at D.No.15/316, Chamanthipuram Village, Kondamitta Mandal, Chittoor District.

...Proposed Respondents No.5.

NOTICE TO PROPOSED REPONDENT NO.5.

The above noted address is the driver of the oil tanker No.AP-03-U-0547. On 19-10-2013 your vehicle and another lorry both vehicles are dashed at Vontimitta P.S. limits, the above noted petitioner S.Moula received serious injuries in that accident in the capacity of cleaner of another lorry. After that the injured petitioner filed claim petition before the above court for compensation. Recently the petitioner added you as necessary party proposed respondent No.5, the said case posted to 27-02-2023 for your appearance.So you appear on the day at 10.30 a.m. above court by personally or through advocate, if fail appearing on the day matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//

G. V. CHALAPATHI

Advocate,

Kadapa. A.P. Cell.No. 9154901010.